# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# ములుగు జయశంకర్ భూపాలపల్లి

శనివారం 21 అక్టోబర్ 2023 | SATURDAY, OCTOBER 21, 2023

MULUGU JAYASHANKAR BHUPALPALLY

పేజీలు PAGES : 8




- భట్టుపల్లిలో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ అధినేత..
- ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే అరూరి రమేశ్
- పెద్దసంఖ్యలో ప్రజలు తరలిరావాలని ఎమ్మెల్యే పిలుపు
- గులాబీ శ్రేణుల్లో జోష్
- ఊపందుకున్న బీఆర్ఎస్ ప్రచారం

IV

# 27న సీఎం కేసీఆర్ రాక

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఈనెల 27న వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొననున్నారు. ఈ మేరకు సభా స్థలాన్ని ఎమ్మెల్యే అరూరి రమేశ్ శుక్రవారం పరిశీలించారు. కాజీపేట-ఉర్సు బైపాస్ రోడ్డులోని భట్టుపల్లిలో సభ నిర్వహణకు పార్టీ శ్రేణులు సన్నద్ధమవుతున్నారు. ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉండడంతో ఎక్కడా ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో రెండో సారి సభకు జననేత వస్తుండడంతో గులాబీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. మరోవైపు ప్రచారంలో బీఆర్ఎస్ జోరు పెంచింది. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు పోతున్నది.

- వరంగల్, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ భట్టుపల్లిలో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహణ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్



మాధవరావుపల్లె కాంగ్రెస్ ఎంపీటీసీ శశిరేఖను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

## బీఆర్ఎస్ పాలన మెచ్చే చేరికలు

8

- రాష్ట్రంలో క్రీడలకు గుర్తింపు
- ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి
- ములుగులో క్రికెట్ పోటీలను ప్రారంభించిన పోచంపల్లి

- నియోజకవర్గంలో పని చేసిందెవరో గుర్తించండి..
- అయ్యో పాపం అంటే అరిగోస పడుతం
- గ్రామాల్లో నాడు, నేడు ఉన్న పరిస్థితులను ప్రజలకు వివరించాలి
- ప్రతి కార్యకర్త మ్యానిఫెస్టోను గడపగడపకూ తీసుకెళ్లాలి
- భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి
- ప్రజా సేవకున్ని ప్రాణంగా కాపాడు కోవాలి.. ఎన్నికల ఇన్‌చార్జి బస్వరాజు సారయ్య
- టేకుమట్ల మండలంలో ఆత్మీయ సమావేశాలు

8లో

*బీఆర్ఎస్ అంటే సంక్షేమం..*

*బీజేపీ, కాంగ్రెస్ అంటే వెనుకబాటు*

# అభివృద్ధికి ఓటెయ్యండి

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం టేకుమట్ల మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బస్వారాజు సారయ్యతో కలిసి ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా అహర్నిషలు కష్టపడ్డానన్నారు. దీనిని నిరంతరం కొనసాగించాలంటే తనను మరో సారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, కాంగ్రెస్, బీజేపీ పాలనలో వెనుకబాటు తనాన్ని ప్రజలకు అర్థమయ్యేలా కార్యకర్తలు వివరించాలన్నారు. నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి సారయ్య మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా పని చేసే గండ్రను ప్రతి కార్యకర్త ప్రాణంగా కాపాడుకోవాలన్నారు.

- టేకుమట్ల, అక్టోబర్20



ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పొందిన లబ్ధిని సమావేశంలో వివరిస్తున్న దివ్యాంగుడు సంగి శంకర్, చిత్రంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

8లో



గోవిందరావుపేట : బూత్ స్థాయి కార్యకర్తలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి, పక్కన మండల ఎన్నికల ఇన్‌చార్జి సమ్మారావు

# ప్రజాసేవే లక్ష్యం

- మీ ఇంటి ఆడబిడ్డగా.. ఆశీర్వదించండి.. బీఆర్ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు
- ముచ్చటగా మూడోసారి కేసీఆర్ విజయం.. కాంగ్రెస్ మ్యానిఫెస్టో పచ్చిబూటకం
- ప్రభుత్వ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి : ములుగు బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి
- గోవిందరావుపేట, తాడ్వాయి మండల కేంద్రాల్లో బూత్ స్థాయి సమావేశం
- ములుగు మండలంలో పార్టీ శ్రేణులతో కలిసి విస్తృత ప్రచారం

## భూపాలపల్లి పట్టణంపై బీఆర్ఎస్ ఫోకస్

2

- నేటి నుంచి ఆత్మీయ సమ్మేళనాలు
- టౌన్ నేతలతో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రత్యేక సమావేశం